# AIIMS Bibinagar Conducted workshop On Health Care

సాక్షి

స్థానికం | సాక్షి

## ఆరోగ్య సంరక్షణపై ఎయిమ్స్‌లో వర్క్‌షాప్



**వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, వైద్యులు**

**బీబీనగర్:** బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా ప్రారంభించి మాట్లాడారు. రోగుల ఆరోగ్య సంరక్షణ, ఆస్పత్రి నిర్వహణలో కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల్లో ఒత్తిడి తగ్గించేలా వర్క్‌షాప్‌లో కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్ రాహుల్ నారంగ్, వైద్యులు జాన్ అశోక్, బిపిన్ వర్గీస్, ప్రొఫెసర్ రేణుకాదేవి, లత, మాలతీష్, సురేష్మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

21/03/2025 | Yadadri(Yadadri District) | Page : 2
Source : https://epaper.sakshi.com/

ABN
ఆంధ్రజ్యోతి

## ఆరోగ్య నిపుణులతో

# నైపుణ్యాలు పెంపొందిస్తాం

- ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య సంరక్షణ నిపుణుల్లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్‌లోని అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)లో నిర్వహించిన కమ్యూనికేషన్, డిజాస్టర్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భాటియా మాట్లాడుతూ ఎయిమ్స్‌లోని నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య అధ్యాపకులు, ఎంఎస్‌సీ నర్సింగ్ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ వ్యూహాలపై అవగాహన కల్పించడంతో రోగుల సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా ఉద్యోగులలో నిబద్ధత, ప్రేరణ మెరుగుపరచడంలో కమ్యూనికేషన్ పాత్ర కీలకమన్నారు. ప్రాక్టికల్ వ్యాయామాలు, కేసులపై చర్చతో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ మెరుగు పరుచుకోవచ్చన్నారు. వర్క్‌షాప్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు పాల్గొని శిక్షణా తరగతులను నిర్వహించారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, సికింద్రాబాద్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రేణుకాదేవి, ఎయిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లత, స్కూల్‌ఆఫ్ డిజిటల్ హెల్త్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్ మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం డీన్ సురేశ్ ముడుస్వామి పాల్గొన్నారు.